# జ్వాల తెలుగు న్యూస్

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...


RNI NO : TELTEL/2023/88524

శనివారం, 27 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 50


# జెన్ జీ పై నాకు గొప్ప నమ్మకముంది

## - మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి : ప్రధాని మోదీ


**న్యూ ఢిల్లీ :** జెన్–జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నానని, వారు కష్టపడి పనిచేసి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తద్వారా వికసిత్? భారత్? లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. యువతకు వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. శుక్రవారం 'వీర్? బాల్ దివస్' సందర్భంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు యువతను ప్రోత్సహించారు. వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాలని మోదీ యువతకు సలహా ఇచ్చారు."మీరు అందరూ జెన్?-జీ, జెన్?-ఆల్ఫా తరంవారు. మీ తరం భారత్?ను అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యం వైపు తీసుకువెళ్తుంది. నేను జెన్?-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నాను. వారిని అర్థం చేసుకుంటున్నాను. మీకు నాకు గొప్ప నమ్మకం ఉంది. ఎవరు చిన్నవారు, ఎవరు పెద్దవారు అనేది వయస్సు నిర్ణయించదు. మీరు చేసే పనులు, సాధించే విజయాల ఆధారంగా గొప్పవారు అవుతారు. మీరు వయస్సులో చిన్నవారు అయినప్పటికీ, ఇతరులు మీ నుంచి స్ఫూర్తి పొందేలా



మీరు పని చేయగలరు."– ప్రధాని నరేంద్ర మోదీషార్ట్? టెర్మ్ పాపులారిటీ కోసం చూడకండి!స్వల్పకాలిక ప్రజాదరణ (పాపులారిటీ) వల్ల యువత పరధ్యానానికి గురికావద్దని ప్రధాని మోదీ సలహా ఇచ్చారు. దేశ నిర్మాణానికి సహకరించిన మహానుభావుల నుంచి, గొప్ప వ్యక్తుల నుంచి ఆదర్శాలను, మంచి విషయాలను నేర్చుకోవాలని సూచించారు. తమ విజయాన్ని తమకే పరిమితం చేసుకోకుండా, దేశ విజయంగా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు.ఎన్?డీఏ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలను చేపట్టి దేశంలోని నిరాశ, నిస్సహాయత వాతావరణాన్ని రూపుమాపిందని, ఇప్పుడు యువతకు ప్రతి రంగంలో పురోగతి సాధించడానికి అవకాశం ఏర్పడిందని మోదీ అన్నారు."గతంలో యువత కలలు కనడానికి కూడా భయపడేవారు. ఎందుకంటే పాత వ్యవస్థలు మంచి ది ఏదీ జరగదనే వాతావరణాన్ని సృష్టించాయి. అప్పట్లో ప్రతి చోట నిరాశ, నిస్సహాయత నెలకొని ఉండేది. కష్టపడి పనిచేయడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ప్రజలు ఆలోచించారు. కానీ నేడు పరిస్థితి మారింది. నేడు మన దేశం ప్రతిభను వెతికి పట్టుకుని, వారికి సరైన వేదికను అంది స్తోంది. 140 కోట్ల దేశ ప్రజల బలం వారి కలల వెనుక ఉంది."

# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి

**తిరుపతి :** తిరుపతిలో జరిగిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలకు విదేశీ సూపర్ హీరోల కంటే మన పురాణాల్లోని గొప్ప వీరుల గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. స్పైడర్మ్యాన్, బ్యాట్మ్యాన్, ఐరన్మ్యాన్ వంటి పాత్రల కంటే మన హనుమంతుడు,



అర్జునుడు వంటి వారు ఎంతో గొప్పవారని ఆయన గుర్తు చేశారు. శ్రీరాముడి వంటి ఉత్తమ పురుషుడు లోకంలోనే లేరని, రామరాజ్యం గురించి నేటి పిల్లలకు వివరించడం మన బాధ్యత అని ఆయన అన్నారు.గతంలో ప్రజలు పురాణాలను మర్చిపోతున్న తరుణంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు () గారు పౌరాణిక చిత్రాల ద్వారా మన సంస్కృతిని మళ్ళీ ప్రజలకు దగ్గర చేశారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ విలువలను కాపాడారని ప్రశంసించారు. అలాగే, దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.2047 నాటికి విశ్వగురువుగా భారత్భారతదేశ భవిష్యత్తుపై చంద్రబాబు నాయుడు ఎంతో ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థిరమైన ప్రగతిని సాధిస్తోందని, 2038 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ప్రపంచ శక్తిగా మన దేశం ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను హైదరాబాద్లో ఐటీని ప్రోత్సహించడం వల్ల నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు అత్యధిక జీతాలు పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, విశాఖలో గూగుల్ పెట్టుబడులు, తిరుపతిలో స్పేస్ సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రాన్ని టెక్నాలజీ కేంద్రంగా మారుస్తున్నట్లు వివరించారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు. భారతీయ కుటుంబ జీవితం దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత బీఆర్ఎస్ బహిరంగ సభలు!

**హైదరాబాద్ :** పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో తదుపరి కార్యాచరణపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మాజీ మంత్రులతో కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో విస్త ృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీశ్రావు, మధుసూదనా చారి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్రెడ్డి, నిరంజన్రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్?లు పాల్గొన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై : పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పై ప్రజల్లో అవగాహన పెంచేలా గ్రామస్థాయి నుంచి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలన్న అంశంపై నేతలు చర్చించారు. అలాగే బహిరంగ సభల నిర్వహణ, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ భేటీలో లోతైన చర్చ జరిగినట్లు సమాచారం. ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వైఖరిపై పోరాటాన్ని మరింత ఉధ ృతం చేయాలన్న దిశగా కేసీఆర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్? ఫైర్ : కాగా ఇటీవల జరిగిన బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్? నిప్పులు చెరిగారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైన చర్చించినట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరేనని, 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు రావాల్సి ఉందని మీడియా సమావేశంలో కేసీఆర్ అన్నారు.పాలమూరు జిల్లాలో క ృష్ణా?నది 300 కిలో మీటర్లు ప్రవహించినా అప్పట్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని కేసీఆర్ వివరించారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు తాము చాలా వాదించి, ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లుగా కేసీఆర్ తెలిపారు. రాష్ట్రాల మధ్య



వివాదాలే పరిష్కరిస్తామని ట్రైబ్యునల్ చెప్పిందన్న కేసీఆర్? బచావత్ ట్రైబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారని ఇటీవల సమావేశంలో కేసీఆర్ పేర్కొన్నారు. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగిన వాళ్లే అప్పుడు లేరని కేసీఆర్ వివరించారు. 1974లో బచావత్ ట్రైబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించినా దాన్ని పట్టించుకున్నవారే లేరని ఆయన ధ్వజమెత్తారు.మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి : పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్? అధినేత కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. భారీ బహిరంగ సభలు పెడుతున్నామని తాను సభలకు రానున్నట్లుగా వెల్లడించారు. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే తామైనా పూనుకోవాలి కదా అని ఆయన అన్నారు. ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చామన్న కేసీఆర్?, మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని ఇక ఉద్యమించక తప్పదని అన్నారు. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉంది? అని ఆయన ప్రశ్నించారు. తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర?యం తీసుకున్నట్లు కేసీఆర్ ఇటీవల తెలిపారు.

# చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు



**హైదరాబాద్/ అమరావతి, డిసెంబర్ 26:** వాతావరణంలో మార్పుల కారణంగా తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. తెల్లవారుజాము నుంచి మంచు దుప్పటి కప్పేసినట్లుగా ఉంటుంది. రాత్రి వేళల్లో గత రెండు వారాలుగా ఉష్ో?గ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లాలంటే జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చంటి పిల్లల నుంచి వ ృద్ధుల వరకు అందరు దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నారు. ఉదయం వాకింగ్ చేసే వాళ్లు సైతం చలి కారణంగా ఇంటికే పరిమితమవుతున్నారు. చిరు వ్యాపారులతోపాటు కూరగాయల విక్రేతలు సైతం ఉదయం వేళ చలి తీవ్రత చూసి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. రహదారులు సైతం జన సంచారం లేకుండా నిర్మానుష్యంగా మారుతున్నాయి.

# బంగ్లాదేశ్లో హిందువులపై దాడిని ఖండించిన భారత్



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారత్ స్పందించింది. ఇటీవల హిందూ యువకుడి హత్యను ఖండిస్తుస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. బంగ్లాదేశ్లో మైనార్టీలపై దాడులు తీవ్ర ఆందోళనకరమని పేర్కొంది. బంగ్లాదేశ్లో నిష్పాక్షికంగా ఎన్నికలు జరగాలని ఆకాంక్షించింది.బంగ్లాదేశ్లో హిందువులు, క్రిస్టియన్లు, బౌద్ధులుసహా మైనార్టీలపై ముష్కర మూకలు కొంతకాలంగా జరుపుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల మైమేన్సింగ్ ప్రాంతంలో హిందువు యువకుడి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. నేరం చేసిన వ్యక్తులను శిక్షిస్తారని ఆశిస్తున్నాం. తాత్కాలిక ప్రభుత్వ హయాంలో హత్యలు, దహనాలు, భూ ఆక్రమణలుసహా 2900కుపైగా హింసాత్మక ఘటనలు మైనార్టీలపై జరిగాయి. ఈ ఘటనలను మీడియా కథనాలుగా, రాజకీయ హింస అని తోసిపుచ్చలేం"

# రేవంత్ రెడ్డిని భీమవరం బుల్లోడు అనాలా


**హైదరాబాద్, డిసెంబర్ 26:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం వేళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, ప్రియాంక గాంధీ మీద ఒట్టు పెట్టి హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎగవేశారని మండిపడ్డారు. నెలకు రూ.2, 500



ఇవ్వడానికి ముఖం లేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు.సీఎం పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. మాట్లాడుతున్నారని విమర్శించారు. రోడ్లపై పెయింట్ వేసుకునే రేవంత్ రెడ్డి పెద్ద స్థాయికి వస్తే మంచిదే.. కానీ మంచి పనులతో రావాలని సూచించారు. పేమెంట్ కోటాలో సీఎం అయ్యి.. ఇప్పుడు కూడా నెలనెలా న్యూఢిల్లీకి సంచులు పంపుతున్నారని ఆరోపించారు. రోజూ తిట్ల పురాణం తప్ప ఇంకోటి లేదంటూ సీఎం రేవంత్ వ్యవహార శైలిని ఎండగట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ఏం భాష? అంటూ ప్రశ్నించారు.హైదరాబాద్ గల్లీల్లో తిరిగిన తాను సైతం తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషులో బూతులు తిట్టగలనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని జాగ్రత్తగా చూసుకోవాలంటూ ఆయన భార్య గీతమ్మకు సూచించారు. ఏనుగు లాంటి కేసీఆర్ను తిడుతున్నారు.. చావు కోరుకుంటున్నారన్నారు. కోటి మంది మహిళలకు జనవరి ఒకటి నుంచి నెలకు రూ. 2,500 ఇస్తామని శపథం చేయాలంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లు తులం బంగారం ఇస్తామని శపథం చేయాలన్నారు.బీఆర్ఎస్కు అండగా నిలుస్తున్న హైదరాబాద్ వాసులకు పాదాభివందనం చేసినా తప్పులేదని పేర్కొన్నారు. నిజమైన మార్పు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ప్రారంభమైందని సంతోషం వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి కొడుకు భూములు కబ్జా చేస్తుంటే కేసు పెట్టిన పోలీసు అధికారిని లూప్ లైన్లో పెట్టారని విమర్శించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పేరు గాంధీ... చేసేవి మాత్రం గాడ్సే పనులు, భూకబ్జాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేడు కాకపోతే రేపైనా సొంతింటికి వెళ్లాల్సిందే


**హైదరాబాద్:** ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను




బీజేపీకి నిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు.అసెంబ్లీలో స్వేఛ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేఛ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేఛ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేఛ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

# రైతు భరోసా నిలిపివేత ప్రచారం అవాస్తవం

**హైదరాబాద్:** తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అవన్నీ పూర్తిగా అవాస్తవమని తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేసింది. ఇటువంటి ప్రచారం దురుద్దేశంతో సాగుతోందని పేర్కొంది. రాష్ట్రంలో ప్రస్తుతం 65 లక్షల మంది రైతులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, అలాంటి కీలక



పథకాన్ని ప్రభుత్వం నిలిపివేయడం జరగదని ఫ్యాక్ట్ చెక్ విభాగం తేల్చి చెప్పింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న వెరిఫికేషన్పై కూడా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.నిజమైన రైతులకే ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో జిల్లా కమిటీలు వెరిఫికేషన్ నిర్వహిస్తున్నాయని తెలిపింది. లబ్ధిదారులకు చెల్లింపుల కోసం ఆర్థిక శాఖ జాబితాలను సిద్ధం చేసి తనిఖీలు చేపడుతోందని వెల్లడించింది. కాబట్టి రైతు భరోసా నిలిపివేస్తున్నారనే ప్రచారం పూర్తిగా తప్పుదోవ పట్టించేదిగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇదే సమయంలో, వాణిజ్య వినియోగంలో ఉన్న భూముల విషయంలో మాత్రమే శాటిలైట్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్రక్రియ చేపడుతోందని వెల్లడించింది. 2024లో నిర్వహించిన సర్వేలో సుమారు నాలుగు లక్షల ఎకరాల భూమి వాణిజ్య అవసరాల కోసం వినియోగంలో ఉన్నట్లు, ముఖ్యంగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపింది.ఈ శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా భూమి నిజంగా సాగులో ఉందా లేదా రియల్ ఎస్టేట్ వెంచర్గా మారిందా అనే విషయాన్ని నిర్ధారిస్తామని ప్రభుత్వం పేర్కొంది. గత ఏడాది రైతు భరోసా పథకం కింద రూ.8,500 కోట్ల నుంచి రూ.9 వేల కోట్ల వరకు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించింది.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శనివారం, 27 డిసెంబర్ 2025


# ఏడుపాయలలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి



**పాపన్నపేట,డిసెంబర్,26, మెదక్ టుడే న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆలయ పరిసర ప్రాంతాల్లో ఓ గుర్తు తెలియని యాచక (73) సంవత్సరాల వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా యాచకుడి గా ఓ వృద్ధుడు సంచారం చేస్తూ ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూన్న యాచకుడు చలి తీవ్రత ను తట్టుకోక. శుక్రవారం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమాచారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించి. ఆచూకీ కోసం పరిశీలించగా ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతుడి శరీరంపై నీలం రంగు చొక్క ధరించి తెల్లని గడ్డం కలిగి ఉన్నాడని. మృతుడి నీ గుర్తించిన సంబంధికులు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్. 8712657920, మెదక్ రూరల్ సీఐ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

# ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు

**సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**
**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**



**పటాన్చెరు డిసెంబర్ 26 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# వడియారం సర్పంచ్ ప్రజల కొరకు అందుబాటులో ఉంటాను సర్పంచ్



**చేగుంట డిసెంబర్ 26 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం వడఎజూఇ
ి యారం గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ వడియారం గ్రామంలో గాంధీ చౌరస్తా దగ్గర ఉన్న ఎనిమిదో వార్డులో ఉన్న బోరు మోటారు కరాబ్ అయినది 8వ వార్డు మెంబరు అయినా శ్రవణ్ కుమార్ సర్పంచ్ కి తెలుపగానే వెంటనే సర్పంచ్ స్పందించి దగ్గర ఉండి రిపేర్ చేయించినాడు. ఎనిమిదో వార్డులో ఉన్న ప్రజలు అభినందనలు తెలిపినారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఎప్పుడు రెండు మోటర్లు అందుబాటులో ఉంచాలి అని చెప్పడం జరిగినది

# బీహెచ్ఎల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 57వ వార్షిక ఉత్సవాలు ఘనంగా

**- అంబారిపై అయ్యప్ప స్వామి ఊరేగింపు వైభవం**








**రామచంద్రపురం డిసెంబర్ 26 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం బీహెచ్ఎల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కీర్తిశేషులు మాలవాన్ గురుస్వామి ఆశీస్సులతో 57వ వార్షిక ఉత్సవాలు అపూర్వ వైభవంతో సాగాయి. ఈ సందర్భంగా అంబారిపై శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం భక్తజన సంద్రం మధ్య అత్యంత ఘనంగా జరిగింది. కావడి, పంచవాయిద్యాల మేళతాళాల నడుమ నగర ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపులో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని "స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణతో పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. చిన్నారులు దీపాలు పట్టుకుని ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గత 57 సంవత్సరాలుగా ప్రతి ఏటా డిసెంబర్ 25వ తేదీన అంబారిపై శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తుల కొలాహలం నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. బీహెచ్ఎల్ ప్రాంతం అంతటా అయ్యప్ప స్వామి నామస్మరణ మార్మోగుతూ ఊరేగింపు కొనసాగి చివరకు అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకుంటుందని అన్నారు. కీర్తిశేషులు మాలవన్ గురుస్వామి ఆశీస్సులతో పాటు దేవాలయ కమిటీ సభ్యులందరి సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు పీవీ రమణ, ఉపాధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి కె. సురేష్‌తో పాటు పరమేశ్వరన్ పిళ్ళై స్వామి, జగన్నాధరావు స్వామి, విశ్వనాథ్ స్వామి, జగదీశ్, ఉదయ్, శేషికాంత్, రామ్‌రెడ్డి, ప్రవీణ్, రాఘవ, శ్రీకాంత్ తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించిన ఈ 57వ వార్షిక ఉత్సవాలు బీహెచ్ఈఎల్ ప్రాంతాన్ని అయ్యప్ప భక్తితో ముంచెత్తాయి.

# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కలెక్టర్

**పాపన్నపేట్ మండల కేంద్రంలోని**
**పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**
**ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన.**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**






**పాపన్నపేట,డిసెంబర్,26, మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండలం పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు.ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృశ్య సారించాలని లక్ష్యాలను పూర్తి చేయాలనిఅన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు.ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లాలో ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడినాయని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు.హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న సీనియర్ జర్నలిస్ట్, పత్రికా సంపాదకులు,

**- ప్రాంతీయ పత్రికల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్.**






**ధర్మపురి,డిసెంబర్,26, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
ప్రాంతీయ పత్రికల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్ కుటుంబ సమేతంగా ధర్మపురికి విచ్చేశారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం, ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆలయంలో స్వామివారి సన్నిధిలో శాంతి, సౌఖ్యాలు, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు యాతాకుల అశోక్ కుటుంబ సభ్యులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా యాతాకుల అశోక్ మాట్లాడుతూ, ధర్మపురి క్షేత్రం ఆధ్యాత్మిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తోందని, గోదావరి నది స్నానం అనంతరం స్వామివారి దర్శనం చేయడం ఎంతో ఆనందం, ఆత్మసాంత్వనను కలిగించిందన్నారు. సమాజ హితానికి, చిన్న ప్రాంతీయ పత్రికల, అభివృద్ధికి స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రంలో భక్తుల

# మరో 9 గిన్నిస్ రికార్డులు లక్ష్యంగా

**- చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న గీతం పూర్వ విద్యార్థిని శివాలి**





**పటాన్చెరువు డిసెంబర్ 26 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
మరో తొమ్మిది గిన్నిస్ వర్డల్ రికార్డులతో చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో గీతం పూర్వ విద్యార్థిని (2016–20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ ముందుకు సాగుతోంది. తన తల్లి కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి కళా ప్రదర్శనను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ రికార్డు ప్రయత్నాలలో భాగంగా, ఓరిగామి కుక్కలు (3,500), టోపీలు (1,600), ఎలుగుబంట్లు (2,500), పైన్ ఆకులు (3,900), ఎక్స్ కవేటర్లు (3,500), డాల్ఫిన్లు (2,500), పేపర్ సర్ఫ్ డిజైన్లు (3,100), క్విల్డ్ ఏంజెల్స్ (3,500), క్విల్డ్ బొమ్మలు (2,700) అతి పెద్ద ప్రదర్శనను గీతంలో ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలన్నింటికీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపి, పరిశీలన తరువాత వారు అధికారక ఫలితాలను వెల్లడిస్తారు.
శివాలి జోహ్రి శ్రీవాస్తవ ఇప్పటికే 21 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తో పేపర్ ఆర్ట్ ప్రపంచంలో ఒక ప్రసిద్ధ పేరు సాధించి, భారతదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ వరల్డ్ రికార్డులను కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. ఆమె సాధించిన విజయాలలో వేలకొద్దీ చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఓరిగామి జంతువులు, వాహనాలు, పక్షులు, ఆకులు, అలంకాల రూపాల రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు ఉన్నాయి. ఇవి అసాధారణమైన ఖచ్చితత్వం, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. శివాలి గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించింది. ఇవి ఓరిగామి, క్విల్లింగ్ కళలో ఆమె అసాధారణ ప్రతిభ, పట్టుదలను ఎలుగెత్తి చాటుతున్నాయి. గీతం ఉన్నతాధికారులు– హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, వివిధ విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు శివాలి ఈ కొత్త ప్రపంచ మైలురాళ్లను సాధించాలని అభిలషిస్తున్నారు.

మెదక్ టుడే
శనివారం, 27 డిసెంబర్ 2025

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషిగణేష్ గడ్డ దేవాలయం

**గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి**

**ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు..**

**సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**





**పటాన్చెరు డిసెంబర్ 26 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయం




ఆ చిన్నాన్నతో నాకు అంత చనువు లేదు. పైగా తనను చూస్తే ఎందుకో కొంచెం భయం వేసేది కూడా. చిన్నాన్న అచ్చు హీరో కృష్ణలా ఉండేవాడు. ప్రమీల చిన్నమ్మనేమో హీరోయిన్ కృష్ణకుమారిలా ఉండేది. నాకు తనతో చనువు ఎక్కువ. చిన్నమ్మ వాళ్లది నల్లగొండ. తనూ, నేనూ ఒకేసారి హైదరాబాద్‌కు, ఆ ఇంటికి వచ్చాం. తను కొత్తకోడలిగా, నేను విద్యార్థిగా. ఇద్దరికీ నాయనమ్మ అంటే భయం. ప్రమీల చిన్నమ్మ ఫ్రీగా ఉంటుంది. అయితే చిన్నాన్న, చిన్నమ్మ కొత్త జంట గనుక వాళ్లిద్దరే ఎటైనా బయటికి గానీ, సినిమాలకి గానీ వెళ్లేవారు. నేను అప్పుడప్పుడూ రంగారావు చిన్నాన్న, గోపిక చిన్నమ్మ వాళ్లతో బయటికి, వాళ్లు తీసుకెళ్తే సినిమాలకూ వెళ్లేదాన్ని. అది కూడా తక్కువే. గోపిక చిన్నమ్మ వాళ్లక్కయ్య మలక్‌పేటలో ఉండేవాళ్లు. తను రెండు రోజులు సెలవులున్నప్పుడు ఎప్పుడైనా అక్కడికి వెళ్తే.. వాళ్లతో కలిసి సినిమా చూసి వచ్చేది. ఒక్కోసారి పొద్దున వెళ్లి సాయంత్రం వచ్చేట్టుగా ఉంటే నన్ను తీసుకెళ్లేది.

ఇంతకూ చిన్నాన్న అలా సినిమాకు తీసుకెళ్లమని నన్ను అడిగేసరికి నా గుండెల్లో రాయి పడింది. ఆ మర్నాడే నేను మా ఊరికి వెళ్దామనుకున్నాను. నా దగ్గర ఖర్చుపెట్టకుండా దాచుకున్నది కొంత డబ్బే ఉంది. అందరికీ టికెట్లు అంటే ఎంత అవుతుందో ఏమో! ఇటు చూస్తే ఎప్పుడూ అడగని చిన్నాన్న అడుగుతున్నాడు.. ఏం చేసేది!? "అయ్యో! మేము ఉండట్లేదు. ఇవాళ మలక్‌పేటకు పోతున్నాం నేనూ, పిల్లలూ!" అన్నది గోపిక చిన్నమ్మ. "మా అన్నయ్య ఒస్తనన్నడు కొలనుపాక నుంచి, నేను కూడ రాను. అయినా ఆడపిల్ల.. అది తీస్కపోవుడేంది? మీరే దానికి చూపియ్యాలె గాని!" అన్నది నాయనమ్మ. "దానికేం తక్వ? అన్నయ్య, ఒదినెలకు గావురాల బిడ్డ! వాండ్ల నాన దానికి మస్తు పైసలిస్తడు!" అన్నాడు చిన్నాన్న నవ్వుతూ. మొత్తానికి నేనూ, శేషగిరి చిన్నాన్న, ప్రమీల చిన్నమ్మ కలిసి నారాయణగూడలోనే వెంకటేశ థియేటర్ వాళ్లే పక్కనే కొత్తగా కట్టిన శ్రీనివాస థియేటర్‌లో 'ప్రేమబంధం' సినిమాకు వెళ్లాం. టిక్కెట్లు ముప్పై రూపాయలైతే క్యూలో నిలబడి నేనే కొన్నాను.

సినిమా కథ, పాటలు బాగున్నాయి. జంధ్యాల కామెడీ డైలాగ్స్ మరీ బాగున్నాయి. శోభన్ బాబు, వాణిశ్రీ హీరోహీరోయిన్లు. అప్పుడే కొత్తగా వస్తున్న జయప్రద.. వాణిశ్రీ చెల్లెలుగా వేసింది. ఆమె పక్కన నెగటివ్ క్యారెక్టర్ దేవదాస్ కనకాల వేశాడు. కె.విశ్వనాథ్ దర్శకుడు. జయప్రదను చూసి ప్రమీల చిన్నమ్మ.. "అబ్బ! ఎంత అందంగ ఉన్నదో! ఈమె తొందరగ టాప్ హీరోయిన్ అయితది" అన్నది. నిజంగా జయప్రద చాలా అందంగా ఉంది. ఆ సంవత్సరమే ఆమె బాపు గారి 'సీతా కళ్యాణం', కె.విశ్వనాథ్ 'సిరిసిరి మువ్వ', కె.బాలచందర్ 'అంతులేని కథ'.. అలా మూడు మంచి సినిమాల్లో నటించింది. మొత్తానికి కొత్త ఏసీ థియేటర్‌లో, కొత్త సీట్లలో, కొత్త జంటతో, పద్నాలుగేళ్ల వయసులో కొంచెం బిడియపడుతూ (వాళ్లిద్దరి మధ్యా నేనెందుకు అని) చూసిన సినిమాగా.. 'ప్రేమ బంధం' గుర్తుండి పోయింది. రంగారావు చిన్నాన్న, గోపిక చిన్నమ్మతో అలా ఎప్పుడూ మొహమాటంగా అనిపించలేదు.సినిమాలు ఎప్పుడైనా ఒకటీ అరా చూడటమే తప్పా.. మేము సినిమాబోతులం కాము. మా ఊరు పల్లె, పట్నం కాకుండా మధ్యతరగతి ఊరు. ఆ ఊరంతటికీ ఒకటే సిన్మా టాకీసు. అందులోకి ఏదొస్తే అదే సినిమా గనుక మాకంటూ పెద్దగా ఎంపిక ఏదీ ఉండేది కాదు. ఆ థియేటర్‌లో గోడలకు బల్లులూ, సీట్లల్లో నల్లులూ, ఆవరణలో కుక్కపిల్లలూ, అప్పుడప్పుడూ పిల్లులూ ఉండేవి. ఇక దోమలూ, చీమలూ మామూలే. ఇవికాక గోడలకు పాన్ ఉమ్ముళ్ల మరకలూ, హాల్‌లో సిగరెట్, బీడీల ధూళిమేఘాల పొగలూ తప్పనిసరి. అయితే, ఇవేవీ మా సంతోషాన్ని తగ్గించేవి కావు. ఇన్ని బఠానీలో, పల్లీలో కొనుక్కున్నామా, కూచుని సినిమా చూశామా.. అంతే! మా దగ్గరికి వచ్చే సినిమాలన్నీ సెకండ రన్ వే! ఒక్కో సినిమా పది పదిహేను రోజులు నడిచేది. చాలాసార్లు మరీ పాత తెలుపు-నలుపు సినిమాలు వచ్చేవి. ఎన్టీయార్, ఏయన్నార్ హిట్ సినిమాలన్నీ అక్కడే చూసాము.

మా ఊరి టాకీసులో అప్పుడప్పుడూ హిందీ సినిమాలు కూడా వచ్చేవి. ఘరౌందా, బాంబే టు గోవా, అస్లీ నక్లీ, హీరా పన్నా, చిత్ చోర్, రజనీగంధ, అర్ధసత్య వంటి ఎన్నో సినిమాలు చూసాం. సిన్మాల మధ్య గ్యాప్ ఉండి ప్రింట్లు దొరక్కపోతే.. ఓ వారం కోసమే హిందీ సిన్మాలు తెచ్చేవారు. 'ఘరౌండా'లో రూనా లైలా, భూపేంద్ర పాడిన 'దో దివానే షహర్ మే' పాట చాలా నచ్చింది నాకు. 'హీరా పన్నా'లో 'పన్నాకి తమన్నా హై కి హీరా ముఝే మిల్ జాయే, చాహే మేరా జాన్ జాయే, చాహే మేరా దిల్ జాయే' పాట టంగ్ ట్విస్టర్‌లా ఉండి.. నేను ఊరికే హమ్ చేస్తూ ఉండేదాన్ని సినిమా మారగానే ప్రతి సినిమాకు వెళ్లాలని మేమేం కంకణం కట్టుకునేవాళ్లం కాదు. ఏడాదికి నాలుగైదు సిన్మాలు చూసేవాళ్లం అనుకుంటా. అసలు మేమే సినిమాకు వెళ్తామని ఇంట్లో అడిగేవాళ్లమే కాదు. పెద్ద నిర్బంధం కూడా ఉండేది కాదు గానీ, మా వెంట ఎవరెవరు వస్తున్నారనీ, సినిమా పేరేంటనే విషయాలు తప్పనిసరిగా అడిగేవారు. 'మంచి మనుషులు', 'మంచి మనసులు' లాంటి పేరులో మంచి ఉన్న సినిమాలో.. మా నానమ్మ వస్తానంటే భక్తి సినిమాలో.. అవీ కాకపోతే బాలనాగమ్మ, భట్టి విక్రమార్క వంటి ఫాంటసీలో.. బొబ్బిలి యుద్ధం, మహామంత్రి తిమ్మరుసు వంటి చారిత్రాత్మక సినిమాలో అయితే "సరే, పోండి!" అనేవాడు నాన్న. 'ప్రేమ' అనే పేరుంటే చాలు.. "ఊరికే ఏం సిన్మాలు? చదువుకోక!" అనేది అమ్మ. 'ముత్యాల ముగ్గు', 'కార్తీక దీపం' లాంటివి ఈజీగా పాసై పోయేవి'మన్మథ లీల', 'అమర ప్రేమ', 'లైలా మజ్ను' ఇట్లాంటి పేర్లు ఉన్నాయంటే ఇంక అంతే సంగతులు! ఆ సినిమాలకు వద్దనేవారు. నిజానికి ముందు చెప్పిన సిన్మాల్లో కూడా ప్రేమ సన్నివేశాలు ఉండేవి. కానీ, కొన్నిటి పేరును చూసే నిర్ణయించేవారు. ఇక శోభన్ బాబు సినిమాల్లో ప్రేమ కాస్త అతిగా, కొన్నిసార్లు ఎబ్బెట్టుగా కూడా ఉండేది. అప్పట్లో దూర దూరంగా ఉండి ప్రేమించుకోవడమో, హీరోహీరోయిన్ల ముఖాలు దగ్గరగా రాగానే ఓ పెద్ద పొద్దుతిరుగుడు పువ్వును కెమెరాకు అడ్డంగా చూపించడమో, గాలికి ఊగుతున్న రెండు జంట పువ్వులను చూపించడమో జరిగేది. 'ఓహో! వీళ్లు ప్రేమించుకుంటున్నారు కాబోలు!' అనుకునేవాళ్లు.


మా ఊరి టాకీసులో అప్పుడప్పుడూ హిందీ సినిమాలు కూడా వచ్చేవి. ఘరౌందా, బాంబే టు గోవా, అస్లీ నక్లీ, హీరా పన్నా, చిత్ చోర్, రజనీగంధ, అర్ధసత్య వంటి ఎన్నో సినిమాలు చూసాం. సిన్మాల మధ్య గ్యాప్ ఉండి ప్రింట్లు దొరక్కపోతే.. ఓ వారం కోసమే హిందీ సిన్మాలు తెచ్చేవారు. 'ఘరౌండా'లో రూనా లైలా, భూపేంద్ర పాడిన 'దో దివానే షహర్ మే' పాట చాలా నచ్చింది నాకు. 'హీరా పన్నా'లో 'పన్నాకి తమన్నా హై కి హీరా ముఝే మిల్ జాయే, చాహే మేరా జాన్ జాయే, చాహే మేరా దిల్ జాయే' పాట టంగ్ ట్విస్టర్‌లా ఉండి.. నేను ఊరికే హమ్ చేస్తూ ఉండేదాన్ని సినిమా మారగానే ప్రతి సినిమాకు వెళ్లాలని మేమేం కంకణం కట్టుకునేవాళ్లం కాదు. ఏడాదికి నాలుగైదు సిన్మాలు చూసేవాళ్లం అనుకుంటా. అసలు మేమే సినిమాకు వెళ్తామని ఇంట్లో అడిగేవాళ్లమే కాదు. పెద్ద నిర్బంధం కూడా ఉండేది కాదు గానీ, మా వెంట ఎవరెవరు వస్తున్నారనీ, సినిమా పేరేంటనే విషయాలు తప్పనిసరిగా అడిగేవారు. 'మంచి మనుషులు', 'మంచి మనసులు' లాంటి పేరులో మంచి ఉన్న సినిమాలో.. మా నానమ్మ వస్తానంటే భక్తి సినిమాలో.. అవీ కాకపోతే బాలనాగమ్మ, భట్టి విక్రమార్క వంటి ఫాంటసీలో.. బొబ్బిలి యుద్ధం, మహామంత్రి తిమ్మరుసు వంటి చారిత్రాత్మక సినిమాలో అయితే "సరే, పోండి!" అనేవాడు నాన్న. 'ప్రేమ' అనే పేరుంటే చాలు.. "ఊరికే ఏం సిన్మాలు? చదువుకోక!" అనేది అమ్మ. 'ముత్యాల ముగ్గు', 'కార్తీక దీపం' లాంటివి ఈజీగా పాసై పోయేవి'మన్మథ లీల', 'అమర ప్రేమ', 'లైలా మజ్ను' ఇట్లాంటి పేర్లు ఉన్నాయంటే ఇంక అంతే సంగతులు! ఆ సినిమాలకు వద్దనేవారు. నిజానికి ముందు చెప్పిన సిన్మాల్లో కూడా ప్రేమ సన్నివేశాలు ఉండేవి. కానీ, కొన్నిటి పేరును చూసే నిర్ణయించేవారు. ఇక శోభన్ బాబు సినిమాల్లో ప్రేమ కాస్త అతిగా, కొన్నిసార్లు ఎబ్బెట్టుగా కూడా ఉండేది. అప్పట్లో దూర దూరంగా ఉండి ప్రేమించుకోవడమో, హీరోహీరోయిన్ల ముఖాలు దగ్గరగా రాగానే ఓ పెద్ద పొద్దుతిరుగుడు పువ్వును కెమెరాకు అడ్డంగా చూపించడమో, గాలికి ఊగుతున్న రెండు జంట పువ్వులను చూపించడమో జరిగేది. 'ఓహో! వీళ్లు ప్రేమించుకుంటున్నారు కాబోలు!' అనుకునేవాళ్లు.

# ధరల పెరుగుదల నేరాల పెరుగుదలకు దారితీస్తోంది: డా. జితేందర్ రావు తనుగుల

**మెదక్ డిసెంబర్ 26 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: బంగారం, వెండి ధరలు నిరంతరంగా పెరుగుతున్న తీరును సమాజంలో పెరుగుతున్న ఒత్తిడితో పోల్చుతూ, పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా నేరాల రేటు కూడా పెరుగుతోందని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టి వై జె ఎఫ్ అధ్యక్షుడు మరియు ది సౌత్ ఇండియా టైమ్స్ ప్రతినిధి డా. జితేందర్ రావు తనుగుల హెచ్చరించారు. మీడియాతో మాట్లాడుతూ డా. తనుగుల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరగడం వంటివి సమాజంలోని బలహీన వర్గాలను నేర కార్యకలాపాల వైపు నెట్టుతున్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక అవసరాలు అందుబాటులో లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు కొరతగా ఉండడం వల్ల ముఖ్యంగా యువతలో పెరిగే నిరాశ దొంగతనాలు, సైబర్ నేరాలు తదితర అక్రమాలకు దారితీస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

చిన్న నేరాలు నుంచి సంఘటిత నేరాల వరకు పెరుగుదల కనిపించడం సమాజ స్థిరత్వం బలహీనపడుతున్నదానికి స్పష్టమైన సంకేతమని ఆయన తెలిపారు. న్యాయ వ్యవస్థలో



జాప్యం, నైతిక విద్య లోపం, సరైన సామాజిక సహాయ వ్యవస్థలు లేకపోవడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఉపాధి సృష్టి, ధరల నియంత్రణ, చట్ట అమలు వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలని డా. జితేందర్ రావు తనుగుల సూచించారు. ఈ సమస్యలను సకాలంలో పరిష్కరించకపోతే తీవ్రమైన శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఆర్థిక అసమతుల్యత మార్కెట్లకే పరిమితం కాదుబీ అది నేరుగా సమాజం మరియు శాంతిభద్రతలపై ప్రభావం చూపుతుంది" అని పేర్కొంటూ, పెరుగుతున్న నేరాల రేటును నియంత్రించేందుకు తక్షణ సంస్కరణలు మరియు సామూహిక బాధ్యత అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

# సరదా గా ఈత కు వెళ్ళి ప్రమాద వశాత్తూ నీటిలో మునిగి ఓ యువకుడు మృతి.

**పాపన్నపేట,డిసెంబర్,26 మెదక్ టుడే న్యూస్:**

ఘనపూర్ ప్రాజెక్టు రెండవ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అందొల్ మండల పరిధిలోని మాన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ (16) తన మిత్రులతో కలిసి మెదక్ చర్చ్ కు వెళ్లి తిరుగు ప్రయాణం లో ఏడుపాయల వద్ద ఉన్న ఘనపూర్ ప్రాజెక్టు రెండవ బ్రిడ్జి వద్ద ఈత కొట్టేందుకు మిత్రులతో కలిసి స్నానం ఆచరిస్తుండగా ప్రమాద వశాత్తూ నీటిలో మునిగి పోతుండడంతో అక్కడే ఉన్న మిత్రులు గమనించి ప్రసాద్ ను కాపాడేందుకు వెళ్ళగా భయం



తో ప్రసాద్ పెట్టుకోవడంతో కాపాడేందుకు వెళ్ళిన మరో మిత్రుడు నీటిలో మునిగి పోతుండడంతో అక్కడే ఉన్న మత్స్యకారుడు గమనించి ఒకరిని కాపాడగా ప్రసాద్ నీటి లో మునిగి పోయాడు. దీంతో మిత్రులు భయభ్రాంతులై పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మిత్రుల పిర్యాదు మేరకు కేసు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# : మధ్యవర్తిత్వంపై సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు

**పనాజీ:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్(%జజీ× ూబతీఋ ఋత్%) మధ్యవర్తిత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని కేసుల్లో ఇరు వర్గాలు మధ్యవర్తిత్వాన్ని ఆమోదిస్తున్నాయని, ఆ ప్రక్రియ విజయవంతం అవుతున్నదని, చాలా తక్కువ ఖర్చుతో ఆ సమస్య ముగిసిపోతున్నదని సూర్యకాంత్ అన్నారు. కేసులను పరిష్కరించే ప్రక్రియలో మధ్యవర్తిత్వ విధానం కీలకంగా మారిందన్నారు. మధ్యవర్తిత్వ అవగాహన అంశంపై గోవాలోని కళా అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సంస్థ ఆ కాన్ఫరెన్స్‌ను ఆర్గనైజ్ చేసింది. మధ్యవర్తిత్వాన్ని విజయవంతమైన, తక్కువ ఖర్చుతో



కూడిన పరిష్కారంగా పార్టీలు ఆమోదిస్తున్నాయని, ఏదైనా కేసు పరిష్కారంలో ఇది రెండు వైపులా విన్-విన్ పరిస్థితిగా ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వ విధానంలో ఎవరిపైనా మధ్యవర్తి నుంచి ఎటువంటి వత్తిళ్లు చేయబోరన్నారు. మీడియేషన్ ఫర్ నేషన్ అన్న కార్యక్రమాన్ని ఆవిష్కరించినట్లు సీజేఐ కాంత్ తెలిపారు. ఒకవేళ ప్రజల్లో అవగాహన పెరిగితే, అప్పుడు మధ్యవర్తిత్వాన్ని ఓ విజయవంతమైన పరికరంగా భావిస్తారని అన్నారు. దీని వల్ల మంచి ఫలితాలు వస్తాయని, ఈ ప్రక్రియ విజయవంతమైందన్నారు. ఈ విషయంలో హైకోర్టులు, జిల్లా కోర్టులను జాగృతం చేశామన్నారు. మధ్యవర్తిత్వం అనేది నిరంతర ప్రక్రియ అని, పాత కేసుల్లోనూ, కొత్త కేసుల్లోనూ ఈ విధానం చెల్లుతుందని, కోర్టులోకి కేసు రాక ముందు కూడా మధ్యవర్తిత్వాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శనివారం, 27 డిసెంబర్ 2025


# విమాన ప్రయాణం ప్రయాణికుల్లో కలవరం

**గుజరాత్ :** గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లండన్‌కు టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే 171 ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 250 మందికిపైగా ప్రయాణికులు మరణించారు. వారిలో విమాన సిబ్బంది సైతం ఉన్నారు. ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలింది. ఆ సమయంలో హాస్టల్‌లో భోజనం చేస్తున్న పలువురు మెడికోలు సైతం మృతి చెందారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఈ ప్రమాదం నుంచి ఒక్క ప్రయాణికుడే ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించంది. ఈ ప్రమాదంలో మరణించిన వ్యక్తులకు రూ. కోటి నష్టపరిహారం అందిస్తామని టాటా గ్రూప్ సంస్థ ప్రకటించింది. ఆ తర్వాత మరణించిన ప్రయాణికుల ఆర్థిక స్థితి గతులు ఎలా ఉన్నాయో తమకు తెలపాలంటూ వారి కుటుంబ సభ్యులకు టాటా సంస్థ స్పష్టం చేసింది. దాంతో మృతుల కుటుంబాలు ఆందోళన వ్యక్తమైంది. రతన్ టాటా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటూ వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు సామాన్యులకు సైతం విమాన ప్రయాణాన్ని



అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉడాన్ పథకాన్ని తీసుకు వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని పలు చిన్న నగరాల్లో సైతం ఎయిర్ పోర్టులు నిర్మించింది.. నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే పేలిపోతాయంటూ దేశంలోని పలు నగరాల్లోని ఎయిర్‌పోర్టులకు బెదిరింపు కాల్స్, ఈ మెయిల్స్ బెడద అధికమైంది. ఈ ఏడాది జనవరి నుంచి నిన్న మొన్నటి వరకు ఇదే రీతిగా ఆకతాయిల బెదిరింపుల పర్వం కొనసాగుతోంది. ఈ తరహా బెదిరింపుల వల్ల గమస్థానానికి బయలుదేరిన విమానంలోని ప్రయాణికులు, సిబ్బందితోపాటు ఎయిర్ పోర్టు సిబ్బంది తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్ లో వచ్చిన బెదిరింపులతో ప్రయాణికులకు కిందకు దించి.. ఎయిర్ పోర్టులో విమానాలను క్షుణ్ణంగా భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారు. చివరకు విమానంలో ఎటువంటి పేలుడు పదార్థాలు లేవంటూ భద్రతా సిబ్బంది ప్రకటనలు చేస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ఈ తరహా ఘటనలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఈ ఫోన్ కాల్స్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినా.. బెదిరింపులకు పాల్పడుతున్న ఆకతాయిల పని ఇప్పటి వరకు పట్టకపోవడం విశేషం. ఈ తరహా ఘటనలతో ప్రయాణికులు తీవ్రంగా కలత చెందుతున్న విషయం విదితమే. ఇదొక్కటే కాదు వాన రాకడ.. ప్రాణం పోకడ ఎవరికి తెలియదన్నట్లుగా ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎప్పుడు బయలుదేరుతుందో.. ఎప్పుడు ల్యాండ్ అవుతుందో చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. ఇక వివిధ సంస్థలకు చెందిన విమానాల్లో పలు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో విమాన సర్వీసులను ఆకస్మాత్తుగా రద్దు చేస్తున్నారు.

# లక్నోలోట డెకరేషన్ పూలకుండీలు లూటీ



**లక్నో:** మాజీ ప్రధాని, రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి 101 వ జయంతి పురస్కరించుకొని (గురువారం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్నో సందర్శించారు. ఈ సందరరేగా వాజ్‌పేయి స్మారక చిహ్నాన్ని మోదీ ప్రారంభించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు లక్నో పార్లమెంట్ సభ్యురాలు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, సీఎం యోగి కూడా ఉన్నారు. ఆయన వెళ్లిన తర్వాత ఒక అవమానకరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. 'రాష్ట్రీయ ప్రేరణ స్థల్' నుండి కొంతమంది స్థానికులు పూల కుండలను లూటీ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. రాష్ట్రీయ ప్రేరణ స్థల్ ప్రారంభోత్సవ సందరరేగా, లక్నో డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పోరేషన్ వసంత్ కుంజ్ రోడ్, గ్రీన్ కారడార్ తో సహా నగరంలోపి పలు కీలక ప్రాంతాల్లో పూల కుండీలు, వేలాడే మొక్కలను అందంగా డెకరేషన్ చేశారు. లూటీ చేస్తున్న ద ృశ్యాలను ఒక వ్యక్తి షూట్ చేస్తూ.. అలా చేయవొద్దని నచ్చచెప్పాడు. అయినా కూడా ఎవరూ పట్టించుకోకుండా కుండీలు బైక్స్, కార్లలో కొందరు తీసుకువెళ్లగా.. నడుచుకుంటూ సంచుల్లో పెట్టుకొని వెళ్లారు. కొంతమంది ప్రధాని మోదీ, సీఎం యోగి ఆదిత్యనాథ్ కటౌట్లను కూడా ఎత్తుకెళ్లారు. ఈ ద ృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేయడంపై నెటిజన్లు దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది 'సర్కారీ మాల్ హై, లూట్ లో' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# జపాన్ నుంచి నేతాజీ చితాభస్మాన్ని తీసుకురండి



స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కుటుంబీకులు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. జపాన్‌లోని టోక్యోలో ఉన్న చారిత్రక బౌద్ధ ఆలయం రెంకో-జిలో ఉన్న నేతాజీ చితాభస్మాన్ని భారత్‌కు త్వరితగతిన తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. 2026 సంవత్సరం జనవరి 23న జరగనున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిలోగా చితాభస్మాన్ని మాత ృభూమి భారత్‌కు తీసుకురావాలని విన్నవించారు. రాష్ట్రపతికి తాను రాసిన లేఖ వివరాలను వెల్లడిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రకుమార్ బోస్ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని దశాబ్దాలు గడిచిపోయినా, నేటికీ నేతాజీ చితాభస్మం విదేశీ గడ్డపైనే ఉండటం విచారకరమని ఆయన తెలిపారు. నేతాజీ మనవడి వీడియో సందేశం"మా కుటుంబం డిసెంబరు 24న రాష్ట్రపతి ముర్ముకు ఒక లేఖను సమర్పించింది. జపాన్‌లోని రెంకోజీ నుంచి నేతాజీ చితాభస్మాన్ని భారత్‌కు తీసుకొచ్చే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్రపతిని కోరాం. నేతాజీ చితాభస్మం భారత గడ్డపైనే ఉండాలి అనేది ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఐఎన్ఏ), నేతాజీ కుటుంబీకుల ప్రగాఢమైన సెంటిమెంట్ అని చెప్పాం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచిపోయినా, నేతాజీ చితాభస్మం విదేశంలోనే ఉండిపోయిందని తలచుకుంటే బాధగా ఉందని వివరించాం. వచ్చే సంవత్సరం జనవరి 23న సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని మనం జరుపుకోబోతున్నాం. వీలైతే అప్పటిలోగా నేతాజీ చితాభస్మాన్ని భారత్‌కు తీసుకొచ్చే దిశగా సహకారాన్ని అందించాలని రాష్ట్రపతికి విన్నవించాం" అని వీడియో సందేశంలో తమ లేఖ గురించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనవడు చంద్రకుమార్ బోస్ వివరించారు. దిల్లీ లో ఐఎన్ఏ స్మారకం నిర్మించాలి"శరత్ చంద్ర బోస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ల కుటుంబంలోని సభ్యుడిగా నేను ఈ లేఖను రాస్తున్నాను" అని తన లెటర్‌ను చంద్రకుమార్ బోస్ మొదలుపెట్టారు. భారత్‌లోని ప్రస్తుత తరానికి, భావితరాలకు నేతాజీ చితాభస్మాన్ని స్వదేశంలోనే చూసుకునే అవకాశం దక్కాలని ఆయన ఆకాంక్షించారు. నేతాజీకి చెందిన ఆజాద్ హింద్ సారథ్యంలో సింగపూర్ వేదికగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటై 2025 అక్టోబరు 21 నాటికి 80 ఏళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. చలో దిల్లీ అంటూ నేతాజీకి చెందిన ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఐఎన్ఏ) బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై భీకరదాడి చేసిందని, వారి త్యాగాలను గుర్తుచేసేలా, గౌరవించేలా దేశ రాజధాని దిల్లీలో ఐఎన్ఏ స్మారకాన్ని నిర్మించాలన్నారు. నేతాజీ కుమార్తె, ప్రొఫెసర్ అనితా బోస్ ఫాఫ్, ఇతర కుటుంబీకులు కూడా గతంలో ఈ అంశాలపై భారత ప్రభుత్వానికి చాలాసార్లు విన్నపాలు చేశారని నేతాజీ మనవడు చంద్రకుమార్ బోస్ చెప్పారు. స్వాతంత్ర్య పోరాట కాలపు హీరో లాంటి నేతాజీ గుర్తులను స్వదేశానికి తీసుకొచ్చేందుకు, సానుకూల దిశగా చర్యలను చేపట్టాలని రాష్ట్రపతిని ఆయన కోరారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' అవార్డులు ప్రదానం



**ఢిల్లీ:** న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను చిన్నారులకు ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావర ణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. ఈ అవార్డులు దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలందరికీ స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి ముర్ము విశ్వాసం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న వారిలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, ఆగ్రాకు చెందిన అజయ్ రాజ్, పంజాబ్ కి చెందిన శవన్ సింగ్, మహారాష్ట్రకు చెందిన అర్ణవ్ అనుప్రియ మహర్షి, ఆంధ్రప్రదేశ్ కు చెందిన శివాని సహా మరికొంతమంది చిన్నారులు ఉన్నారు.

# మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదు- అత్యున్నత పరిణామం



**న్యూ ఢిల్లీ :** మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదని, దాని అత్యున్నత పరిణామమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్ అన్నారు. శుక్రవారం దక్షిణ గోవాలోని సాంకోలేలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన 'మధ్యవర్తిత్వం-ప్రాముఖ్యత' అనే సదస్సులో ఆయన ప్రసంగించారు. కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. పెండిగ్ కేసులు తగ్గడంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్య తను నొక్కి చెప్పారు. సుప్రీం కోర్టు స్థాయిలో దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'మధ్యవ ర్తిత్వం వల్ల కేసులు త్వరగా పరిష్కారం అవుతాయి. ఇంకా చాలా తక్కువ ఖర్చుతో ముగిసిపోతాయి. వ్యాపార, వివాహ సమస్యలు, వాహన ప్రమాద క్లైయిమ్?లు, చెక్? బౌన్స్? కేసుల్లో మధ్యవర్తిత్వం చాలా మెరుగ్గా పనిచేస్తుంది. మనకు ప్రత్యేకంగా మీడియేషన్? సెంటర్ కూడా ఉంది. నేషనల్? లీగల్ సర్వీసెస్ అథారిటీ, మీడియేషన్ అండ్ కాన్సిలేషన్? ప్రాజెక్ట్ కమిటీ, సుప్రీం కోర్టు లీగల్ సర్వీస్ కమిటీలు ఉన్నాయి. వివాదాలను పరిష్కరించిం మధ్యవర్తిత్వాన్ని ఉపయోగపడతాయి. మధ్యవర్తిత్వం చట్టం బలహీనతకు సంకేతం కాదు. దాని అత్యున్నత పరిణామం. ఇది తీర్పు సంస్కృతి నుంచి భాగస్వామ్య సంస్కృతికి నిజమైన పరివర్తనను తీసుకువస్తుంది. ఫలితంగా మనం సామరస్యాన్ని పెంపొందిస్తాము. మనకు దాదాపు 2.5 లక్షల మధ్యవర్తుల అవసరం ఉంది. దీనిపై అవగాహన కల్పించేందుకు వారికి సరిగ్గా శిక్షణ ఇవ్వాలి. ప్రైవేట్?తో పాటు ప్రభుత్వ రంగాల నుంచి కూడా మధ్యవర్తిత్వం వహించేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. "-జస్టిస్ సూర్యకాంత్?, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిమధ్యవర్తిత్వం అనేది రెండు పక్షాలకు విజయవంతమైన ప్రక్రియగా విస్తృతంగా ఆమోదం పొందుతోందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. తక్కువ ఖర్చుతో ఇరుపక్షాలకూ ప్రయో జనకరమైన పరిష్కారంగా మారిపోతుందని అన్నారు. ఇది న్యాయం కోరే వారికి మాత్రమే కాకుండా, బార్, బెంచ్ వంటి ప్రత్యక్ష వాటాదారులకు కూడా ప్రయోజ నమన్నా రు. అంతకుముందు మధ్యవర్తిత్వం నిర్వహించడంలో ప్రపంచాని కి భారత దేశం కేంద్ర బిందువుగా మారనుందని, ఇందులో దేశం నాయకత్వం వహించే రోజులు ముందున్నాయని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. ప్రభుత్వంతో సహా పబ్లిక్ రంగ సంస్థలు, న్యాయనిపుణులు, పరిశ్రమలు, పౌరసమాజం కృషితో దేశం ఈ స్థాయికి చేరనుందని తెలిపారు. ఇందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురా వాల్సి ఉందని, మధ్యవర్తి త్వాన్ని పాఠశాల, కళాశాల, యూనివ ర్సిటీల దశ నుంచి ప్రారంభించి ఈ స్థాయిని పొందవచ్చన్నారు. అంతేగాకుండా పటిష్ఠ మౌలిక సదుపాయాలను కల్పించడం, శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్‌లు జారీ చేయాల్సి ఉందని అభిప్రా యపడ్డారు. మీడియేషన్ అన్నది భారతీయ సంప్రదాయంలో భాగమని, చోళుల కాలంలోనే వర్తకుల మధ్య వివాదాల పరిష్కా రానికి దీన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ కేంద్రం(ఐఏఎంసీ) ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో నిర్వహించిన 'ఇండియా మీడియేషన్ వీకెండ్-2024' కార్యక్రమంలో జస్టిస్ హిమా కోహ్లి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగపూర్ ఐఎంసీ వంటి సంస్థలతో కలిపి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రపంచస్థాయిలో గుర్తింపు వస్తుం దని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మధ్యవర్తిత్వ నిర్వహణకు 2023లో చట్టం రావడం ఓ సానుకూల పరిణామమని, దీన్ని మన సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సవరణలు చేస్తూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

# తిరువనంతపురం మేయర్‌గా వి.వి.రాజేశ్ ప్రమాణం



**కేరళ :** కేరళ రాజధాని తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్‌గా కి చెందిన వి.వి.రాజేశ్ ఎన్నికయ్యారు. మేయర్ ఎన్నికలో ఆయనకు 51 ఓట్లు వచ్చాయి. 101మంది సభ్యులున్న తిరువనంతపురం కార్పోరేషన్‌లో కి చెందిన 50మంది కౌన్సిలర్లతోపాటు ఓ స్వతంత్ర సభ్యుడూ రాజేశ్‌కు మద్దతు ఇచ్చారు. మేయర్ అభ్యర్థి .శివాజీకి 29 ఓట్లు, మేయర్ అభ్యర్థి .శబరినాథన్‌కు 17ఓట్లు వచ్చాయి. కు అనుకూలంగా పడిన మరో రెండు ఓట్లు తర్వాత తిరస్కరణకు గురయ్యాయి. ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత తిరువనంతపురం మేయర్‌గా బీజేపీకి చెందిన %ఎ.ఎ%.రాజేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో బీజేపీ తొలిసారి జయకేతనం ఎగురవేసింది.

# శివానికి రాష్ట్రీయ బాలపురస్కార్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** దేశ రాజధాని ఢిల్లీలో వీర్ బాల్ దివస్ ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన పిల్లలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ఏపీకి చెందిన పారా అథ్లెట్ శివాని ( రాష్ట్రీయ బాల పురస్కార్ అందుకున్నారు. శివాని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మద్దికెర గ్రామం. గత నాలుగేళ్లగా జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ్మ ప్రతిభ కనబరుస్తున్నందుకు శివానిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. అలాగే తెలంగాణకు చెందిన పడకంటి విశ్వనాథ్ కార్తికేయకు రాష్ట్రపతి ముర్ము రాష్ట్రీయ బాల పురస్కార్ అందించారు. విశ్వనాథ్ కార్తికేయ




తెలంగాణ మేడ్చల్ మల్కాజ్‌గిరి వాసి.కాగా.. కర్నూలు జిల్లా మద్దికెరకు చెందిన శివానికి పుట్టుకతోనే ఆమె కుడిచేయి మోచేతి వరకే ఉంటుంది. అయినప్పటికీ ఆమె తల్లిదండ్రులు ఆమె భవిష్యత్‌క కోసం ఎంతో కష్టపడ్డారు. చిన్నప్పటి నుంచి చదువుతో పాటు క్రీడల్లో కూడా ఎంతో ఉత్సాహం కనబరిచేది. నవోదయా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రోత్సాహంతో హైదరాబాద్‌లోని ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శివాని పారా అథ్లెటిక్స్‌లో శిక్షణ తీసుకుంటోంది. 2023లో విశాఖలో జరిగిన దివ్యాంగుల పోటీల్లో జావెలిన్ త్రో, షాట్‌పుట్‌లో శివాని బంగారు పతకాలు సాధించింది. ఆపై జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ శివాని పతకాలను సాధించింది. దుబాయిలో జరిగిన పారా యూత్ ఏసియన్ గేమ్స్, ఢిల్లీలో జరిగిన గ్రాండ్ ప్రిక్స్ పోటోల్లో కూడా పాల్గొని తన సత్తా చాటింది శివాని.

# కుల్దీప్ సెంగర్‌కు బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు ముందు నిరసన



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ యువతిపై అత్యాచారం కేసులో దోషి అయిన బీజేపీ మాజీ నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు విధించిన జైలు శిక్షను ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీనిపై నిరసనలు వెల్లువెత్తాయి. శుక్రవారం మహిళా సంఘాలకు చెందిన పలువురు మహిళలు ఢిల్లీ హైకోర్టు ముందు నిరసన తెలిపారు. కుల్దీప్ సింగ్ సెంగర్ జైలు శిక్షను నిలిపివేసి బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు చేతపట్టిన మహిళలు ఈ మేరకు నినాదాలు చేశారు.కాగా, ఢిల్లీ హైకోర్టు ముందు మహిళల నిరసనపై ఢిల్లీ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు వెలుపల నిరసన ప్రదర్శనలు చేయడం నిషేధమని తెలిపారు. ఈ నేపథ్యంలో నిరసనకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మైక్ ద్వారా పోలీస్ అధికారి హెచ్చరించారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలియజేయాలని నిరసనకారులను కోరారు.

# ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై జీఎస్‌టీ తగ్గింపు

ఢిల్లీ: దేశ రాజధాని నగరం ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎయిర్ ప్యూరిఫైయర్స్‌పై జీఎస్‌టీ తగ్గింపు అంశంపై ఢిల్లీ హైకోర్టు ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జీఎస్‌టీ తగ్గింపు అంశంపై వివరణాత్మక స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వానికి 10 రోజుల సమయం ఇచ్చింది. ఢిల్లీలోని గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నందువల్ల ఎయిర్ ప్యూరిఫైయర్ల ను మెడికల్ డివైసెస్‌గా వర్గీకరించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో అడ్వకేట్ కపిల్ మదన్ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై రెండు రోజుల క్రితం విచారణ జరిపిన న్యాయస్థానం దేశ రాజధాని నగరం ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎయిర్ ప్యూరిఫయర్స్‌పై వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ)ని ఎందుకు తాత్కాలికంగా మినహాయించలేకపోతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇక ఈ అంశంపై ఢిల్లీ కోర్టు ఇవాళ మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. జీఎస్‌టీ తగ్గింపుపై నిర్ణయం తీసుకునేందుకు జీఎస్‌టీ మండలికి ఇబ్బందేమిటని ప్రశ్నించింది.యితే, ఎయిర్ ప్యూరిఫైయర్లపై జీఎస్‌టీ తగ్గింపు కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కేంద్రం వ్యతిరేకించింది. వర్గీకరణను ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుందని, ఈ విషయంపై జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. జీఎస్‌టీ కౌన్సిల్ ఒక రాజ్యాంగ సంస్థ అనిఅన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇందులో పాల్గొంటున్నందున జీఎస్‌టీ తగ్గింపు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయలేమని కేంద్రం తరపున విచారణకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ వెంకట్రామన్ అన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..